క్లుప్తంగా

నేడు సమావేశం

మద్దిరాల: సీఎం కప్ క్రీడల నిర్వహణకు సంబంధించి మండలం కేంద్రంలో గురువారం అధికారులు, ప్రజాప్రతినిధులకు సమావేశం ఏర్పాటు చేయనున్నామని మద్దిరాల ఎంపీడీఓ సరోజ తెలిపారు. బుధవారం ఆమె మండల కేంద్రంలోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఎంపీపీ అధ్యక్షతన ఎంపీడీఓ కార్యాలయంలో జరగనున్న ఈ సమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిధులు విధిగా హాజరై విజయవంతం చేయాలని కోరారు.

విద్యుదాఘాతంతో పాడిగేదె మృతి

అర్వపల్లి: విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి చెందిన సంఘటన బుధవారం జాజిరెడ్డిగూడెం మండలం కొమ్మాల గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పాడి రైతు బడుగుల లింగయ్యకు చెందిన పాడి గేదె బుధవారం మేతకోసం వెళ్లి గ్రామ శివారులోని గుర్రపుడొంక సమీపంలో మేస్తూ ఈదురు గాలికి అక్కడే పడి ఉన్న విద్యుత్ వైర్లకు తగిలి షాక్‌తో అక్కడికక్కడే మృతి చెందింది. దీని విలువ రూ. 80వేలు ఉంటుందని రైతు లింగయ్య తెలిపారు. ఈదురు గాలులకు రెండు రోజుల క్రితం స్తంభం విరిగిపడి వైరు నేలమీద పడిఉన్నా తొలగించకపోవడం, వాటిద్వారా విద్యుత్ సరఫరా అవుతుండడంతో వాటికి గేదెకు తగిలి చనిపోయినట్లు చెప్పారు. తనకు కుటుంబానికి విద్యుత్ అధికా

సమాజ మార్పులో పాట ఎంతో కీలకం



రామారావుకు నివాళులర్పిస్తున్న అరుణోదయ సమాఖ్య నాయకులు

నూతనకల్: సమాజ మార్పులో గాయకులు ఆలపించే పాట ఎంతో కీలకమని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు నాగన్న అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన అరుణోదయ రామారావు 4వ వర్ధంతి సభలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో అరుణోదయ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉదయగిరి, గంటా నాగయ్య, సైదులు, తడకమళ్ల సంజీవ్, బొల్లె వెంకన్న, కనుకుంట్ల సైదులు, సుంకిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, దేసోజు మధు పాల్గొన్నారు.

రులు నష్టపరిహారం చెల్లించాలని కోరారు.

నాటు సారా పట్టివేత

పెన్‌పహాడ్: నాటు సారా తరలిస్తున్న వ్యక్తిని జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులు బుధవారం పట్టుకొని కేసు నమోదు చేశారు. జిల్లా టాస్క్‌ఫోర్స్ సీఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని పెదగార కుంట తండాకు చెందిన లాలు 10లీటర్ల సారాను తరలిస్తుండగా దూపహాడ్ గ్రామ శివారులో పట్టుకొని 10లీటర్ల సారా, బైక్‌ను స్వాధీనం చేసుకొని, లాలుపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కానిస్టేబుల్స్ మహేష్, నర్సింగ్ పాల్గొన్నారు.

సుంకరి వీరన్నకు నివాళి

నాగారం: మండలంలోని శాంతినగర్ గ్రామానికి చెందిన సుంకరి వీరన్న (40) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు బుధవారం మృతుడి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. బీఆర్‌ఎస్ నాయకులు మృతుడి కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమాల్లో వైస్‌ఎంపీపీ గుంటకండ్ల మణిమాల, రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి తండ్రి గుంటకండ్ల రామచంద్రారెడ్డి, సర్పంచ్‌లు నాగుల్ మీరా, సుధాకర్, కూరం వెంకన్న, డాక్టర్ ఎస్.వై.చారి, షేక్ బడేసాబ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ నాయకులు ఎల్మకంటి సోమయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మన్ యానాల ఇంద్రాసేనారెడ్డి, కొలిపాక సాయికుమార్, పంది శ్రీను, ఎస్‌కె.వలీ, జానీ, సంపత్, అక్బర్ పాష, చాంద్‌పాష, నరేష్ తదితరులు ఉన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

అర్వపల్లి: జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని కాసర్లపహాడ్ గ్రామానికి చెందిన గుడిసె పెద్దల క్ష్మమ్మ అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. దీంతో అర్వపల్లి యోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్, బీఆర్‌ఎస్ పార్టీ నాయకుడు బొడ్డు రామలింగయ్య యాదవ్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంచాల రామ్మూర్తి, ఉయ్యాల రాము, వేముల గణేష్, ఉయ్యాల రవి తదితరులు ఉన్నారు.

వెంకట్రాంపురం మాజీ సర్పంచ్ మృతి

మునగాల: మండలంలోని వెంకట్రాంపురం గ్రామ మాజీ సర్పంచ్ జిల్లేపల్లి లక్ష్మమ్మ (75) అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. లక్ష్మమ్మ 1993లో సీపీఎం నుంచి సర్పంచ్‌గా గెలుపొందారు. కాగా లక్ష్మమ్మ మృతదేహాన్ని పలు పార్టీల నాయకులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సర్పంచ్ దొంగరి రమ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తొగరు రమేష్, నాయకులు సుంకర అజయ్‌కుమార్, ఎలక నరేందర్‌రెడ్డి, కోల ఉపేందర్‌రావు, దొంగరి శ్రీనివాస్, సొంపంగు గోపి, కాంగ్రెస్ నాయకులు గరిణె కోటేశ్వరరావు, సీపీఎం నాయకులు బచ్చలకూర స్వరాజ్యం, సుందరయ్య, సాంబయ్య, నాగేంద్రబాబు ఉన్నారు.

'పది'లో ప్రభుత్వ విద్యార్థుల హవా



సూర్యాపేట టౌన్: జిల్లా కేంద్రంలోని నంబర్ -2 స్కూల్‌లో 9.7 జీపీఏ సాధించిన విద్యార్థిని అముక్తమాల్యదకు స్వీటు తినిపిస్తున్న పాఠశాల హెచ్‌ఎం వెంకన్న, ఉపాధ్యాయులు



9.7 జీపీఏ సాధించిన అనంతారం మోడల్ స్కూల్ విద్యార్థినులు శృతి, నందిని, అక్షిత

తిరుమలగిరి (తుంగతుర్తి): ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదో తరగతి ఫలితాల్లో మండలంలోని సర్కారు పాఠశాలల విద్యార్థుల అత్యుతుత్తమ జీపీఏ పాయింట్లు సాధించి సత్తాచాటారని మండల విద్యాధికారి ఐ.శాంతయ్య తెలిపారు. ఎనిమిది ప్రభుత్వ పాఠశాలల్లో 309 మంది విద్యార్థులకు 259 మంది ఉత్తీర్ణత (83.81 శాతం) సాధించినట్లు తెలిపారు. అనంతారంలోని మోడల్ స్కూల్‌కు చెందిన శృతి, ఎన్.నందిని, కె.అక్షిత 9.7 జీపీఏ సాధించారు. ఈ పాఠశాలలో 87 మందికి 83 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ పేర్కొన్నారు.

ఆత్మకూర్ (ఎస్)లో 84.17శాతం

ఆత్మకూర్ (ఎస్): పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఆత్మకూర్(ఎస్) మండల వ్యాప్తంగా 436 విద్యార్థులకు 367 మంది (84.17 శాతం) విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇస్తళాపురం, ఆత్మకూర్ ఎస్, నెమ్మికల్ పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించాయి. మండల కేంద్రంలోని గురుకుల పాఠశాల విద్యార్థులు వినయ్‌కుమార్, శివ, మహేందర్ 9.5 జీపీఏ సాధించారు.

'ఇమాంపేట' విద్యార్థిని శ్రీజ ప్రతిభ

సూర్యాపేట రూరల్: పదో తరగతి ఫలితాల్లో మండలంలోని ఇమాంపేట ఆదర్శ పాఠశాల విద్యార్థిని శ్రీజ 10జీపీఏ సాధించి మండల టాపర్‌గా నిలిచింది. ఇదే విధంగా పాఠశాలలో 21మంది విద్యార్థులు 9.0 జీపీఏ సాధించారు. ఈ పాఠశాలలో 98 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా శ్రీజను పాఠశాల ప్రిన్సిపాల్ శంకర్ నాయక్ అభినందించారు. అలాగే సూర్యాపేట మండల వ్యాప్తంగా ఎనిమిది జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 198 మంది విద్యార్థులు పదో తరగతి వార్షిక పరీక్షలు రాయగా 174మంది పాసయ్యారు. దీంతో మండల వ్యాప్తంగా 87.87శాతం ఉత్తీర్ణత నమోదైంది.

మద్దిరాలలో 89.2శాతం



మొరిశెట్టి జాహ్నవి (10 జీపీఏ)

మద్దిరాల: పది ఫలితాల్లో మండలంలో మొత్తం 213 మంది విద్యార్థులకు 190 మంది పాసై 89.2 శాతం ఉత్తీర్ణతను సాధించినట్లు ఎంఈఓ రాములు నాయక్ తెలిపారు. మద్దిరాల గురుకుల పాఠశాలలో 75 మంది విద్యార్థులకు 71 మంది విద్యార్థులు పాసయ్యారు. ఇదే పాఠశాలకు చెందిన ఎం.జాహ్నవి 10 జీపీఏ సాధించగా మాధవి 9.7,నికిత 9.7, సింధుశ్రీ 9.7 సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. చిన్ననెమిల, పోలుమల్ల హైస్కూళ్లు 100శాతం ఉతీర్ణత సాధించాయి.

నంబర్-2 స్కూల్‌లో..

సూర్యాపేట టౌన్: పదో తరగతి ఫలితాల్లో జిల్లా కేంద్రంలోని నంబర్-2 ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తాచాటారు. ఈ పాఠశాలలో 36 మంది విద్యార్థులు పరీక్షలకు 34 మంది పాసై 95శాతం ఉత్తీర్ణత సాధించారు. ఆర్.అముక్తమాల్యద 9.7జీపీఏ, కె.శ్రీజ 9.5 సాధించినట్టు పాఠశాల హెచ్‌ఎం అంకతి వెంకన్న తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్వీట్లు తినిపించి అభినందించారు.

నూతనకల్‌లో 96.6శాతం ఉత్తీర్ణత

నూతనకల్: పది ఫలితాల్లో మండల విద్యార్థులు 96.6శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారి రాములు నాయక్ తెలిపారు. మిర్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10మంది విద్యార్థులకు 10మంది పాసై 100శాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 100మందికి 98మంది ఉత్తీర్ణులయ్యారు. మండల కేంద్రానికి చెందిన భౌ ష్యా 9.5జీపీఏ సాధించింది.

సత్తాచాటిన 'నాగారం' విద్యార్థులు



వై.శశికుమార్ (9.8) టి.ప్రశాంత్ (9.7)

నాగారం: నాగారం మండలంలో 443 మంది విద్యార్థులు టెన్త్ పరీక్షలకు హాజరుకాగా వారిలో 406 మంది పాసై 91.65 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ బి.బాలు నాయక్ తెలిపారు. నాగారంలోని బీసీ బాలుర గురుకులం పాఠశాల విద్యార్థులు గుండాల సాయిరాం 10/10 జీపీఏ, వై.శశికుమార్ 9.8, టి.ప్రశాంత్ 9.7 జీపీఏ సాధించినట్లు ఎంఈఓ పేర్కొన్నారు.

'పెన్‌పహాడ్'లో బాలికలు ముందంజ



సీహెచ్ సంగీత (9.7) సౌమ్య (9.7)

పెన్‌పహాడ్: మండలంలోని ఏడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఒక ఆదర్శ, కేజీబీవీ పాఠశాలల్లో మొత్తం 289మంది విద్యార్థులకు 228మంది (79శాతం) ఉత్తీర్ణత సాధించారు. దోసపహాడ్ గ్రామంలోని బీసీ బాలికల గురుకులానికి చెందిన సీహెచ్ సంగీత 9.7జీపీఏ, సౌమ్య 9.7 జీపీఏ సాధించి మండల టాపర్‌లుగా నిలిచారు.

తుంగతుర్తి గురుకులంలో వందశాతం ఉత్తీర్ణత

తుంగతుర్తి : పదో తరగతి వార్షిక పరీక్ష ఫలితాల్లో మండలంలో 88.74 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ బోయిని లింగయ్య తెలిపారు. మండల వ్యాప్తంగా 551 మంది విద్యార్థులకు 489 మంది ఉత్తీర్ణులయ్యారని పేర్కొన్నారు. తుంగతుర్తిలోని గురుకులంలో 100శాతం , తూర్పుగూడెం జెడ్పీహెచ్‌ఎస్‌లో 100శాతం, మైనార్టీ గురుకులం 96.49, తుంగతుర్తి జెడ్పీహెచ్ ఎస్ బాలుర 96.49 శాతం, ఆర్వీఆర్వీ గురుకులం 93.5శాతం, గొట్టిపర్తి జెడ్పీహెచ్‌ఎస్ 93శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

మండల టాపర్లుగా కవలలు



శివాన్షి శాన్విత

అర్వపల్లి: పదో తరగతి ఫలితాల్లో అర్వపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన కొమారు శివాన్షి 9.5 జీపీఏ, శాన్విత 9.2 జీపీఏ సాధించి మండల టాపర్లుగా నిలిచారని ఉమ్మడి మండల ఎంఈఓ బి.బాలునాయక్ తెలిపారు. శివాన్షి, శాన్వితలు అర్వపల్లికి చెందిన కొమారు శ్రీనివాస్-అరుణ దంపతులకు జన్మించిన కవలలు కావడం విశేషం. కాగా, జాజిరెడ్డిగూడెం మండలంలో ఈ సారి పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల నందు ఉత్తీర్ణత శాతం తగ్గింది. మండలంలో ఆరు జెడ్పీహెచ్‌ఎస్‌లు, ఒక కేజీబీవీ ఉండగా ఏ స్కూల్‌లోనూ వంద శాతం ఫలితాలు రాలేదు.

489 మంది విద్యార్థులకు 417 మంది ఉత్తీర్ణత



పి. మధుమిత (9.8 జీపీఏ) ఎం. ధనుష్ (9.7 జీపీఏ)

చివ్వెంల: మండలంలో జి.తిర్మలగిరి, వట్టి ఖమ్మంపహాడ్, తిమ్మాపురం, గుంజలూరు గ్రామ పాఠశాలలు నూరుశాతం ఫలితాలు సాధించాయి. మండల వ్యాప్తంగా ఎనిమిది హైస్కూళ్లలో 489 మంది విద్యార్థులకు 417 మంది ఉత్తీర్ణత సాధించారు. గిరిజన బాలికల గురుకులానికి చెందిన పి.మధుమిత 9.8 మార్కులతో మండల టాపర్‌గా నిలువగా, బాలుర గురుకుల పాఠశాలకు చెందిన పి.ధనుష్ 9.7 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచాడు. జి.తిర్మలగిరి స్కూల్‌లో హరిప్రసాద్, బి.చందుపట్ల పాఠశాలలో డి.బాలోజీలు 9.5 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు.

తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనాలి

- వైఎస్సార్ టీపీ అధికార ప్రతినిధి రాంరెడ్డి



జి.తిర్మలగిరిలో మొలకెత్తిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న పిట్ట రాంరెడ్డి, నాయకులు

చివ్వెంల: అకాల వర్షం వల్ల తడిసిన ధాన్యానంతా రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా కొనుగోలు చేయాలని వైఎస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిట్ట రాంరెడ్డి డిమాండ్ చేశారు. పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిల ఆదేశాల మేరకు బుధవారం మండల పరిధిలోని జి.తిర్మలగిరి గ్రామ శివారులో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. మార్చి, ఏప్రిల్‌లో కురిసిన వర్షాలకు 2లక్షల 34 వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందన్నారు. ఎకరాకు రూ.10 వేల చొప్పున రైతులకు పరిహారం చెల్లిస్తామని చెప్పిన కేసీఆర్ ఇంత వరకు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పంట నష్టం జరిగింది కేవలం లక్షా 51 వేల ఎకరాల్లో మాత్రమే అనడం సబబు కాదన్నారు. ఐదెకరాల్లో నష్టపోతే ఎకరం మాత్రమే అని రాసుకున్నారని ఆరోపించారు. ఎలాంటి షరతులు, తరుగు తీయకుండా ధాన్యం కొనుగోలు చేయాలని, తూకం వేసిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బులు జమచేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు గోరంట్ల సంజీవ, పెన్‌పహాడ్ మండల అధ్యక్షుడు తాడోజు జనార్ధాన చారి, రాఘవరెడ్డి, మల్సూర్, వెంకటనర్సయ్య, సతీష్, సురేష్, సతీష్, శ్రీను, దేవయ్య, శ్రీనివాస్ రెడ్డి, ఉప్పల్ రెడ్డి, శాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

చివ్వెంల: సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీఆర్‌డీఓ ఎస్.కిరణ్ కుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని బి.చందుపట్ల గ్రామంలో అజాదిగా అమృత మహోత్సవ్ 2.0 కార్యక్రమంలో భాగంగా మహిళ సంఘాలకు నిర్వహించిన అవగాహన సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా బ్యాంకింగ్, ఇతర ఆర్థిక సేవలు, డిజిటల్ బ్యాంకింగ్ లావాదేవీలుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎల్‌డీఎం చింతల బాపూజీ, డీపీఎం రత్తయ్య, ఎంపీటీసీ కోడి బండ్లయ్య, సర్పంచ్ ధరావత్ హముదా, మండల సమాఖ్య అధ్యక్షురాలు తూముల జయలక్ష్మి, ఏపీఎం రాంబాబు, సీసీ రమణ, అనిత, లావణ్య తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న డీఆర్‌డీఓ కిరణ్‌కుమార్

ఐక్య ఉద్యమాలతో హక్కుల సాధన



పీవీ రావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాల మహానాడు నాయకులు

భానుపురి(సూర్యాపేట): దళితులు ఐక్య ఉద్యమాలు చేయడం ద్వారానే హక్కులను సాధించుకోగలమని మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు తలమల్ల హస్సేన్ అన్నారు. బుధవారం మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు పీవీ.రావు 71వ జయంతి సందర్భంగా స్థానిక రైతు బజార్ అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక, అనుకూల పోరాటంతో దళితులంతా ఉద్యోగ, ఉపాధి, రాజకీయ, సామాజిక రంగాల్లో తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంఘం నియోజకవర్గ అసెంబ్లీ అధ్యక్షుడు అఖిల్, రాష్ట్ర కార్యదర్శి దేవయ్య, ఏడిండ్ల అశోక్, అనుములపూరి జానకి రాములు, నామ నాగయ్య, ఎడ్ల ముక్కంటి, వెంకటరత్నం, నామ వేణు, గాజుల నరసయ్య, అశోక్, గంపల అంతయ్య, సంజయ్, కట్ల మురళి, చంద్రయ్య, కళ్యాణ్, నరేష్, నాగయ్య, భద్రాచలం పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడలను విజయవంతం చేయాలి



సమావేశంలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

నాగారం: సీఎం కప్-2023 క్రీడలను విజయవంతం చేయాలని ఎంపీపీ కూరం మణివెంకన్న అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సీఎం కప్ 2023 క్రీడల నిర్వహణపై అధికారులు, ప్రజాప్రతినిధులతో నిర్వహించిన మండల స్థాయి సమీక్ష సమావేశంలో మాట్లాడారు. మండల స్థాయిలో ఈనెల 15 నుంచి 17 వరకు 15-36 ఏళ్ల వయస్సు గల వారికి అథ్లెటిక్స్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, ఫుట్‌బాల్ పోటీలు నిర్వహిస్తారని తెలిపారు. గెలుపొందిన వారికి ఈ నెల 22నుంచి 24 వరకు జిల్లా స్థాయిలో జరిగే క్రీడలకు ఎంపిక చేస్తారన్నారు. జిల్లాస్థాయిలో రాణించిన వారికి ఈనెల-28 నుంచి 30వరకు జరిగే రాష్ట్ర స్థాయి క్రీడలకు పంపుతారన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ గుంటకండ్ల మణిమాల, ఎంపీడీఓ జి.శోభారాణి, ఎంఈవో బి.బాలునాయక్, ఎస్ఐ జి.ముత్తయ్య, ఎంపీఓ ధార శ్రీనివాస్, ఏపీఓ రవి, సూపరింటెండెంట్ ముత్తయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

హనుమజ్జయంతి వేడుకలు ప్రారంభం



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న అర్చకులు, పాల్గొన్న భక్తులు

భానుపురి (సూర్యాపేట): జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం రోడ్డులో గల అతి పురాతనమైన శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో శ్రీ హనుమాన్ జయంతి ఉత్సవాలు పంచాహ్నిక దీక్షగా బుధవారం కలశస్థాపనతో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా దేవాలయ ప్రధాన అర్చకులు ధరూరి రామానుజాచార్యులు స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. మొదటి రోజు కలశస్థాపన, అఖండ దీపారాధన చేశారు. వివిధ పరాయణాలు చేపట్టారు. ఈనెల 11న అష్టోత్తర శతఘటాభిషేకం, 12న లక్ష నాగవల్లి దళార్చన, 13న లక్ష మల్లెల పుష్పార్చన, 14 ఆదివారం హనుమాన్ జయంతి సందర్భంగా 108 పర్యాయాలు హనుమాన్ చాలీసా నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధానార్చకుడు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ కొత్త ఆంజనేయులు, ఏఓ ఎంపీ లక్ష్మణరావు, అర్చకులు ధరూరి శ్రీధరాచార్యులు, ధరూరి శ్రీనాథ చార్యులు, ధరూరి భాను కుమార్, కీసర దేవేంద్ర చార్యులు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు వెంపటి సురేష్, శంకర్ లాల్, బోనగిరి వెంకటేశ్వర్లు, వాసా నాగేశ్వరరావు, కొండలనాయుడు, గుండా వెంకన్న, పురం నాగరాజు, రాఘవేందర్, చైతన్య, పబ్బా రజని తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి రూ.25వేల ఆర్థికసాయం



వెలుగుపల్లిలో ఆర్థికసాయం అందజేస్తున్న టీఆర్‌ఎస్ నాయకులు

తుంగతుర్తి: మండలంలోని వెలుగుపల్లి గ్రామ సర్పంచ్ మామిడి వెంకన్న తండ్రి శ్రీరాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బుధవారం టీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ పంపించిన రూ.25 వేలను మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థికసాయంగా అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మట్టపల్లి కవిత-కుమార్, ఉపసర్పంచ్ మొదాల పరమేష్, రాములు, యాకూబ్, వీరయ్య, ముత్తయ్య, స్కైలాబ్, వెంకన్న, జలేందర్, యాదగిరి, సోమేష్, సురేష్, సైదులు, భిక్షం, సుధాకర్, వెంకటయ్య పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

అర్వపల్లి: జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన వడకాల సైదులు ఇటీవల గొర్రెలు మేపడానికి వెళ్లి పిడుగుపాటుకు గురై మృత్యువాత పడ్డాడు. దీంతో బుధవారం మృతుడి కుటుంబాన్ని బీఎస్పీ నాయకులు పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలమాలే వేసి నివాళులర్పించారు. అనంతరం 25కేజీల బియ్యం, కొంత ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నియోజకవర్గ ఉపాధ్యక్షురాలు కమటం శోభాబాయి, మండల అధ్యక్షుడు చెర్కుపల్లి లక్ష్మణ్, జీడి వెంకన్న, జీడి సరోజ, వడకాల కృష్ణ, చింత యాదయ్య, పేరెల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

'డబుల్' అవకతవకలపై విచారణ జరిపించాలి



కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న రావిపహాడ్ గ్రామస్తులు

దురాజ్‌పల్లి(సూర్యాపేట): మోతె మండలం రావిపహాడ్ గ్రామంలో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి అర్హులైన పేదలందరికీ ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో ఆ గ్రామానికి చెందిన పేదలు బుధవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్ ఏఓ శ్రీదేవికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో రావిపహాడ్ గ్రామస్తులు వెలుగు మధు, చేగువేరా, గోపగాని లక్ష్మయ్య, సంద్ర మధు, ఇట్టమల్ల మాణిక్యమ్మ, కల్లెపెల్లి సుగుణమ్మ, పెరుమళ్ల నాగమణి పాల్గొన్నారు.

ఉత్తములుగా తీర్చిదిద్దడం అభినందనీయం



ఆధ్యాత్మిక శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్న వేణుగోపాలాచార్యులు

భానుపురి(సూర్యాపేట): పురాతనమైన, మహోన్నతమైన సనాతన హిందూ ధర్మ సంస్కృతి, సంప్రదాయాలు, మన ప్రాచీన విజ్ఞానం భావి పౌరులైన బాలబాలికలకు అవగాహన కల్పించి వారిని ఉత్తములుగా తీర్చిదిద్దడం అభినందనీయమని వేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రధాన అర్చకులు ఎన్‌సీహెచ్.వేణుగోపాలాచార్యులు, మహిత ఇండేన్ అధినేత తోట శ్యామ్ ప్రసాద్ అన్నారు. బుధవారం పట్టణంలోని భగవద్గీతా మందిరంలో నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక శిక్షణ తరగతులను వారు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శిక్షణ తరగతుల నిర్వాహకులు నాగవెల్లి ప్రభాకర్, పర్వతం శ్రీధర్ కుమార్, అయినాపురం శ్రీనివాస్, మొరిశెట్టి రామ్మూర్తి, నాగవెల్లి దశరథ, దేవులపల్లి ప్రశాంతి,యోగా మాస్టర్ శ్రీమతి రూప,నాగవెల్లి శ్రీలత ,బైరు విజయకృష్ణ,రామ నర్సయ్య, పర్వతం సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

దురాజ్‌పల్లి(సూర్యాపేట): ఐకేపీ, పీఏసీఎస్ కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని తెలంగాణ కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ, జిల్లా రైతు సంఘం కార్యదర్శి దొడ్డ వెంకటయ్య, జిల్లా రైతు సంఘం గౌరవ అధ్యక్షుడు లక్ష్మయ్య డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా విస్తృత స్థాయి కౌన్సిల్ సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్రాల వద్ద టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, కాంటా వేసిన ధాన్యాన్ని వేగవంతంగా మిల్లులకు తరలించాలని, తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని మద్దతు ధర కల్పించి కొనుగోలు చేయాలని కోరారు. జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దూళిపాల ధనుంజయ నాయుడు, పోకల వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బొల్లు ప్రసాద్, రాష్ట్ర కౌలు రైతుల సంఘం కార్యదర్శి అన్నెం పాపిరెడ్డి పాల్గొన్నారు.

మామిడి రైతులకు 'అకాల' నష్టం

- వడగళ్లు, అకాల వర్షాలతో దెబ్బతిన్న మామిడి తోటలు
- జాజిరెడ్డిగూడెం మండలంలో సుమారు 200 ఎకరాల్లో పంటనష్టం
- ప్రభుత్వమే ఆదుకోవాలని రైతుల వేడుకోలు



ఈదురుగాలికి రాలిన మామిడికాయలు

అర్వపల్లి : జిల్లాలో ఎక్కడా లేని విధంగా జాజిరెడ్డిగూడెం మండలంలో ఇటీవల కురిసిన వడగళ్లు, అకాల వర్షాలతో మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వర్షం కారణంగా చెట్లపై నుంచి మామిడికాయలు నేలరాలి రైతులు కోలుకోలేని విధంగా దెబ్బతిన్నారు. అయితే మామిడి పంట డిసెంబర్, జనవరిలో పూత ప్రారంభమై ఫిబ్రవరి, మార్చి నుంచే దిగుబడి రావాల్సి ఉండగా, ఈ ఏడాది పూత మార్చిలో వచ్చింది. అదికూడా సరిగ్గా లేకపోవడంతో 50శాతం మాత్రమే మామిడి కాసింది. కానీ కాసిన కొద్ది కాయలు ఈదురుగాలి, వడగళ్ల వర్షానికి రాలిపోయాయి. లక్షల రూపాయల పెట్టుబడి పెట్టి సాగు చేస్తే అకాల వర్షాలు నట్టేట ముంచాయని మామిడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

జాజిరెడ్డిగూడెం మండలంలో ఇలా..

జిల్లాలో ఎక్కడా పడని విధంగా ఇటీవల జాజిరెడ్డిగూడెం మండలంలో భారీ వడగళ్ల వర్షం కురవడంతో సుమారు 6వేల ఎకరాల్లో వరిపంటలు దెబ్బతిన్నాయి. అలాగే 200 ఎకరాల్లో మామిడి తోటలు పాడయ్యాయి. వ్యవసాయ అధికారులు ప్రాథమికంగా నష్టం అంచనావేసి జిల్లా అధికారులకు నివేదిక పంపారు. మండలంలో కొమ్మాల, అర్వపల్లి, అడివెంల, వేల్పుచర్ల, బొల్లంపల్లి, సీతారాంపురం, కాసర్లపహాడ్, తిమ్మాపురం తదితర గ్రామాల్లో మామిడి తోటలకు ఎక్కువగా నష్టం వాటిల్లింది. అలాగే మామిడి కౌలు రైతులు కూడా గతంలో ఎన్నడూ లేని విధంగా నష్టపోయారు. ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని రైతులు కోరుతున్నారు.

ఐదు ఎకరాల్లో నష్టం



ఐదు ఎకరాల్లో మామిడి తోట సాగు చేశా. ఇటీవల వరుసగా పదిరోజుల పాటు కురిసిన వడగళ్ల, అకాల వర్షాలకు కొన్ని చెట్లు విరిగిపడ్డాయి. మొత్తం కాయలు రాలిపోయాయి. ఇంతవరకు ఇంతటి నష్టం ఎప్పుడు రాలేదు. అలాగే మూడు ఎకరాల మునగ తోట కూడా పూర్తిగా పాడైంది.

– దరూరి యోగానందచారి, మామిడి రైతు, కొమ్మాల

రూ. 3లక్షల వరకు నష్టపోయాను



అర్వపల్లి శివారులో ఆరు ఎకరాల వరకు మామిడితోట సాగు చేశా. ఇంతవరకు ఒక్కసారి కూడా మామిడికాయ ఏరలేదు. చెట్లకు ఉన్న కాయలు వడగళ్ల వర్షానికి రాలిపోయాయి. సుమారు 3లక్షల వరకు నష్టపోయా.

– మేదబోయిన జోగయ్య, మామిడి రైతు, అర్వపల్లి